Digital, tmedia.net.in

# టీ-మీడియా

tmedia.net.in

సామాజికం.. ప్రజల పక్షం...

నిజం మా లక్ష్యం... ప్రజలే మా శక్తి...

11వ వార్షికోత్సవం 2016 - 2026

మీ ఆదరణ... మా ప్రేరణ... ధన్యవాదాలు!

సంపుటి : 8
సంచిక :336
పేజీలు : 5

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

గురువారం 03/09/2026 టీమీడియా మెయిన్ ఎడిషన్ ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ






## అధిష్ఠానం నిర్ణయం కోసం వేచి చూస్తున్నా

### 'రాజీనామా'పై కొండా సురేఖ కీలక వ్యాఖ్యలు

టీ మీడియా, సెప్టెంబర్ 2 ,హైదరాబాద్ బ్యూరో : కాంగ్రెస్ అధిష్ఠానం ఏ నిర్ణయం తీసుకుంటుందోనని వేచి చూస్తున్నట్లు మంత్రి కొండా సురేఖ తెలిపారు. దిల్లీలో ఉన్న ఆమె ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేను కలిసినట్లు వివరించారు. అంతకుముందు మీడియాతో చిట్?చాట్?గా మాట్లాడారు. తనను రాజీనామా చేయమని ఇప్పటివరకు చెప్పలేదని తెలిపారు. బీసీనైన తనకో న్యాయం, ఇతర సామాజిక వర్గాలకు మరో న్యాయమా అని కొండా సురేఖ ప్రశ్నించారు.కేబినెట్‌లో ఇతర సామాజికవర్గాలపై ఆరోపణలు ఉన్నాయన్నారు. మరి వాటన్నింటికి ఏం సమాధానం చెబుతారు? ఏం చర్యలు తీసుకుంటారని ప్రశ్నించారు. అన్ని విషయాలను పరిగణనలోకి తీసుకోవాలని ఖర్గేను కోరినట్లు తెలిపారు. జరుగుతున్న అన్ని వ్యవహారాలపైన ఇప్పటికే ఖర్గే, రాహుల్, ప్రియాంక గాంధీ సహా అధిష్ఠాన

➤ మిగతా 2వ పేజిలో..

## రక్షణ ఎక్స్‌పోకు రండి



**- అనుమతులు ఇప్పించండి**

**- రాజ్‌నాథ్‌సింగ్‌తో సీఎం రేవంత్ భేటీ**

టీ మీడియా, సెప్టెంబర్ 2 ,హైదరాబాద్ బ్యూరో : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్?లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026కు హాజరుకావాలని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను సీఎం రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. సదస్సులో భాగంగా నిర్వహించే రక్షణ ఎక్స్‌పోను ప్రారంభించాలని, కావాల్సిన అనుమతులనూ మంజూరు చేయాలని కోరారు. దేవరకద్ర డీఆర్?డీఎల్? ప్రాజెక్టుకు ఉచితంగా భూమి ఇస్తామని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుకు ఇప్పటికే 750 ఎకరాల భూసేకరణ జరుగుతోందన్న సీఎం, మరో 750 ఎకరాలు సేకరించి ఇస్తామని కేంద్రమంత్రికి చెప్పారు.

రక్షణ ఎక్స్‌పోకు రండి భారత్ ఫ్యూచర్ సిటీలో డిసెంబర్ 7 నుంచి 9 వరకు ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026 నిర్వహించనున్నట్లు సీఎం రేవంత్? కేంద్రమంత్రికి తెలిపారు. సదస్సులో భాగంగా నిర్వహించే రక్షణ ఎక్స్‌పోను ప్రారంభించాలని కోరారు. దిల్లీలో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో సమావేశమైన రేవంత్ రెడ్డి రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. రక్షణ ఎక్స్‌పోలో ఏరోస్పేస్, డిఫెన్స్, స్పేస్ రంగాలకు సంబంధించిన ప్రత్యేక సదస్సు నిర్వహిస్తామన్నారు. ఎయిర్‌షో, పారిశ్రామిక, భూ రక్షణ వ్యవస్థల ప్రత్యక్ష ప్రదర్శనలు ఉంటాయని వివరించారు. రక్షణ రంగ పరిశ్రమలు, స్టార్టప్‌లు, యువ శాస్త్రవేత్తలు ఎక్స్‌పోలో పాల్గొంటారని, ఇలాంటి సదస్సుకు రక్షణమంత్రి హాజరై వారికి మార్గనిర్దేశం చేస్తే ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉంటుందని తెలిపారు.

రక్షణ ఎక్స్‌పో-2026ను అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్వహించేందుకు సహకరించాలని రాజ్‌నాథ్‌సింగ్‌కు రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఎయిర్‌షో నిర్వహణకు అవసరమైన గగనతల అనుమతులు ఇవ్వాలన్నారు. భారత వైమానిక దళానికి చెందిన విమానాలు, సూర్యకిరణ్, సారంగ్ ఏరోబాటిక్ బృందాలు ప్రదర్శనలో పాల్గొనేలా సహకరించాలని

➤ మిగతా 2వ పేజిలో..

## పది చదివి.. పెద్ద డాక్టర్లలా ఫోజులు

### -హైదరాబాద్‌లో 10 మంది ఫేక్‌గాళ్లు అరెస్ట్



టీ మీడియా, సెప్టెంబర్ 2 , సైబరాబాద్: కమిషనరేట్ పరిధిలో నకిలీ వైద్యుల దందాపై పోలీసులు కొరడా ఝుళిపించారు. కుత్బుల్లాపూర్ జోన్ డీసీపీ కోటి రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఓటీ, లా అండ్ ఆర్డర్ పోలీసులు, వైద్య అధికారులతో కలిసి ఏకకాలంలో 10 నకిలీ క్లినిక్‌లపై మెరుపు దాడులు నిర్వహించారు. మేడ్చల్, సంగారెడ్డి జిల్లాల

➤ మిగతా 2వ పేజిలో..

## మండిపోతున్న ఉల్లిపాయల ధరలు..



### ఒకేసారి డబుల్..

టీ మీడియా, సెప్టెంబర్ 2 , ఢిల్లీ బ్యూరో :సామాన్యులకు బ్యాడ్‌న్యూస్. నిత్యావసర వస్తువుల ధరలు భారీగా పెరుగుతున్నాయి. కూరగాయలతో పాటు సరుకుల ధరలు పెరుగుతుండటంతో సామాన్యులపై మరింత భారం పడుతోంది. రోజువారీ

➤ మిగతా 2వ పేజిలో..



## తిరుమలలో ఏసీబీ దాడులు

### టీటీడీ డిప్యూటీ ఈవో ఇంట్లో సోదాలు

టీ మీడియా, సెప్టెంబర్ 2 , తిరుమల : తిరుమల తిరుపతి దేవస్థానం డిప్యూటీ ఈవో మెండు లోకనాథం నివాసంలో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఆదాయానికి మించి ఆస్తుల ఆరోపణల నేపథ్యంలో ఇవాళ ఉదయం నుంచి తిరుపతి పెదకాపు లేఔట్?లోని లోకనాథం ఇంటితో పాటు ఆయన బంధువుల ఇళ్లలోనూ ఏకకాలంలో తనిఖీలు చేపట్టారు. ఏసీబీ డీఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఉదయం 6 గంటల నుంచి 7 బృందాలుగా ఏర్పడిన అధికారులు తనిఖీలు చేస్తున్నారు.తిరుమలలో లోకనాథంకు సంబంధించిన వసతి గృహంతో పాటు, తిరుపతిలోని లోకనాథం ఇద్దరు బావమరుదుల ఇళ్లతో పాటు, ఏర్పేడు మండలం చెల్లూరులోని అతని సోదరుడి నివాసంలో కూడా తనిఖీలు చేపట్టారు. తిరుపతి ఎస్టీవీ నగర్ ఎస్‌బీఐ బ్రాంచ్ లాకర్లను పరిశీలిస్తున్నారు. ఏసీబీ దాడుల సమయంలో లోకనాథం ఇంట్లోనే ఉన్నారు. తనిఖీల్లో రూ.కోట్ల విలువైన బంగారు ఆభరణాలు, స్థిర, చరాస్తులు గుర్తించినట్లు సమాచారం. 2011లో టీటీడీ డిప్యూటీ ఈవో భూపతిరెడ్డి నివాసంలో ఏసీబీ సోదాలు నిర్వహించింది. దాదాపు 15 ఏళ్ల తర్వాత టీటీడీ ఉద్యోగి నివాసంలో తనిఖీలు చేయడం ఇదే తొలిసారి.తిరుమల డిప్యూటీ ఈవో లోకనాథం పై ఆదాయానికి మించిన ఆస్తుల ఆరోపణల నేపథ్యంలో దాడులు చేపట్టామని ఏసీబీ డిఎస్పీ శ్రీనివాస్ రావు తెలిపారు. ఆదాయానికి మించి ఆస్తుల వ్యవహారంలో కేసు నమోదు చేసి ఉదయం నుంచి సోదాలు

➤ మిగతా 2వ పేజిలో..

# కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం

### ఛార్జిషీట్ విడుదల చేసిన కేటీఆర్

టీ మీడియా, సెప్టెంబర్ 2 ,హైదరాబాద్ బ్యూరో : 1000 రోజుల కాంగ్రెస్ పాలనలో ఎటుచూసినా విధ్వంసం, వికృతమే కనిపిస్తుందని బీఆర్?ఎస్? కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనపై బీఆర్ఎస్ పార్టీ నేతలతో కలిసి ఆయన ఛార్జిషీట్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు హరీశ్ రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, సబితా ఇంద్రారెడ్డి సహా ఇతర నేతలు పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి చేయకున్నా 4.50 లక్షల కోట్లు అప్పులు చేసిందన్నారు. గురుదక్షిణ కింద కృష్ణా, గోదావరి నీళ్లను ఏపీకి తరలించే కుట్ర జరుగుతోందని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

### మీ పాలన క్రిమినల్ వేస్ట్

కాంగ్రెస్ 1,000 రోజుల పాలనపై కేటీఆర్ నిప్పులు చెరిగారు. రాష్ట్రంలో ఎటుచూసినా విధ్వంసం, వికృతమే తాండవం చేస్తున్నాయని మండిపడ్డారు. అన్ని రంగాల్లో సర్కార్ విఫలమైందని, కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన క్రిమినల్ వేస్ట్ అని ధ్వజమెత్తారు. పేదల భూములను నిషేధిత జాబితాలో పెట్టి 30 శాతం కమీషన్లు తీసుకుంటున్నారని ఆరోపించారు. కేసీఆర్ తెలంగాణను దేశానికి అన్నపూర్ణగా మారిస్తే, కాంగ్రెస్ నాశనం చేసిందంటూ దుయ్యబట్టారు.

### తెలంగాణకు అన్యాయం



ఏపీ సీఎం చంద్రబాబుకు గురుదక్షిణ కింద కృష్ణా, గోదావరి జలాలను తరలించుకుపోయే ప్రయత్నం జరుగుతోందని కేటీఆర్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. తెలంగాణ ప్రాజెక్టులకు వ్యతిరేకంగా లేఖలు రాసిన వ్యక్తి (ఆదిత్యానాథ్ దాస్?)ను సలహాదారుగా పెట్టుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గోదావరి, కృష్ణా జలాల వాటాల్లో తెలంగాణకు అన్యాయం జరిగితే ఊరుకోమని, మరో ఉద్యమానికి శ్రీకారం చుడతామని హెచ్చరించారు. విద్యా వ్యవస్థను సీఎం రేవంత్‌రెడ్డి భ్రష్టు పట్టిస్తున్నారన్న కేటీఆర్, హెచ్?సీయూ భూ కుంభకోణంపై దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో అవినీతి 3 పువ్వులు, 6 కాయల్లా వర్ధిల్లుతుందని కేటీఆర్ ఎద్దేవా చేశారు. లిక్కర్ బాటిల్ మూతల నుంచి మేడారం గద్దెల టెండర్ల వరకు అంతా అవినీతేనని ఆరోపించారు. భూమి కనబడితే సీఎం సోదరులు, బంధువులు భూతాల్లా వాలిపోతున్నారని విమర్శించారు. మాట్లాడితే కేసీఆర్ రాజీనామా

➤ మిగతా 2వ పేజిలో..



## ఇన్‌స్టా రీల్స్ చూసి దొంగనోట్ల తయారీ..

### ముగ్గురు అరెస్ట్

టీ మీడియా, సెప్టెంబర్ 2 శంషాబాద్: ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ చూసి నకిలీ కరెన్సీ తయారు చేసి చలామణి చేస్తున్న ముఠా గుట్టును శంషాబాద్ జోన్

➤ మిగతా 2వ పేజిలో..

## రక్షణ ఎక్స్‌పోకు రండి

కోరారు. స్టాటిక్ ఎయిర్‌క్రాఫ్ట్ ప్రదర్శనకు కూడా సహకరించాలన్నారు. భూ, నౌకా, వైమానిక దళాలకు చెందిన అత్యాధునిక రక్షణ వ్యవస్థలను ప్రదర్శనలో ఏర్పాటు చేయాలని, త్రివిధ దళాల ఉన్నతాధికారులు, ప్రతినిధులు భాగస్వామ్యులు కావాలని సీఎం విజ్ఞప్తి చేశారు. హెచ్?ఏఎల్?, బీఈఎల్?, బీడీఎల్?, ఎండీఎల్? వంటి ప్రభుత్వ రంగ సంస్థలు, డీఆర్‌డీవో ప్రయోగశాలలు రక్షణ ఎక్స్‌పోలో విస్తృతంగా పాల్గొని స్వదేశీ రక్షణ సాంకేతికతను ప్రదర్శించాలని కేంద్రమంత్రిని సీఎం కోరారు.

### 750 ఎకరాలు సేకరించి ఇచ్చేందుకు సిద్ధం

ఆదిలాబాద్ విమానాశ్రయానికి సంబంధించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 750 ఎకరాలు భూ సేకరణ చేపట్టిందని రాజ్‌నాథ్ సింగ్‌కు రేవంత్‌రెడ్డి వివరించారు. రక్షణ శాఖ 1500 ఎకరాలు కోరినందున మరో 750 ఎకరాలు సేకరించి ఇచ్చేందుకు సిద్ధమని తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర మండలంలో రక్షణ పరిశోధన, అభివృద్ధి ప్రయోగశాల (డీఆర్?డీఎల్)? ఆధ్వర్యంలో చేపట్టనున్న ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు 416.18 ఎకరాల భూమిని కేటాయించేందుకు ఇప్పటికే టీజీఐఐసీ అంగీకరించిందన్నారు. ఎకరానికి కాకుండా మొత్తం భూమికి సంవత్సరానికి కేవలం ఒక్క రూపాయి నామమాత్రపు లీజు అద్దెతో 33 సంవత్సరాల కాలానికి భూమిని కేటాయించనున్నట్లు తెలిపారు. అవసరమైతే దానిని మరో రెండుసార్లు లీజు పొడిగించుకునే అవకాశం ఉందని సీఎం చెప్పారు.

## తిరుమలలో ఏసీబీ దాడులు

నిర్వహిస్తున్నామన్నారు. తిరుపతి నగరంలో పెద్దకాపు లేఅవుట్‌లో ఉన్న లోకనాథం నివాసంతో పాటు ఏకకాలంలో 5 చోట్ల దాడులు చేశామన్నారు. లోకనాథం బంధువులు, ఇద్దరు బావమరుదుల ఇళ్లతో పాటు ఆయన సోదరుడి నివాసం, తిరుమలలోని ఆయన కార్యాలయంలోనూ తనిఖీలు చేపట్టామన్నారు. తనిఖీలలో పలు పత్రాలు, నగదు, బంగారం, వెండిని గుర్తించామన్నారు. ఇప్పటి వరకు ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నట్లు గుర్తించామని పూర్తి వివరాలను దర్యాప్తు ముగిసిన తర్వాత వెల్లడిస్తామన్నారు.

## మహిళపై వేధింపులు.. బీఆర్ఎస్ నేత జక్కుల కిరణ్‌కుమార్‌పై కేసు



టీ మీడియా, సెప్టెంబర్ 2 ,హైదరాబాద్ బ్యూరో:హైదరాబాద్‌లో బీఆర్ఎస్ నేత జక్కుల కిరణ్‌కుమార్‌పై నేరేడ్ మెట్ పోలీసులు కేసు నమోదు చేశారు. అత్యాచారం, దాడి, బెదిరింపులు, కులం పేరుతో దూషించడం వంటి ఆరోపణలతో పాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కూడా కేసు నమోదైంది. ఓ మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఈ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. తనకు పెళ్లయిన విషయాన్ని దాచిపెట్టి జక్కుల కిరణ్‌కుమార్ తనతో సన్నిహితంగా మెలిగారని మహిళ ఫిర్యాదులో ఆరోపించారు.వ్యాపార భాగస్వామ్యం కోసం ఆయనకు రూ.30 లక్షలు ఇచ్చినట్లు తెలిపారు. అనంతరం తనపై, తన 10 ఏళ్ల కుమారుడిపై దాడి చేశారని ఆరోపించారు. అంతేకాకుండా తన కులం పేరుతో దూషించి అవమానించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. తన ఫొటోలను మార్ఫింగ్ చేసి పరువు తీసేందుకు ప్రయత్నించారని, హైదరాబాద్ విడిచి వెళ్లాలని బెదిరించారని మహిళ ఆరోపించారు. చంపేస్తామని కూడా బెదిరించినట్లు ఫిర్యాదులో వెల్లడించారు. ఈ ఆరోపణలపై నేరేడ్ మెట్ పోలీసులు కేసు నమోదు చేశారు.నేరేడ్ మెట్ పోలీస్ స్టేషన్‌లో బీఎన్ఎస్‌లోని 69, 74, 79, 115(2), 351(2) సెక్షన్ల కింద కేసు నమోదు కాగా, ఎస్సీ, ఎస్టీ (అట్రాసిటీస్ నిరోధక) చట్టం–2015లోని సెక్షన్ 3(2)(ఐ) కింద కూడా కేసు నమోదు చేశారు. ప్రస్తుతం పోలీసులు ఫిర్యాదులో పేర్కొన్న ఆరోపణలపై దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఆరోపణలు దర్యాప్తులో నిర్ధారణ కావాల్సి ఉంది.

## మండిపోతున్న ఉల్లిపాయల ధరలు..

కూలీ చేసుకుని జీవితం కొనసాగించేవారు మరింత ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల టమాట ధరలు పెరగ్గా.. ఇప్పుడు ఉల్లిపాయల ధరలు గత కొద్దిరోజులుగా మండిపోతున్నాయి. ఒకవైపు చక్కెర ధరలు పెరుగుతున్న క్రమంలో ఇప్పుడు ఉల్లి కూడా తోడైంది. గత కొద్ది రోజుల్లో ఉల్లి ధరలు గణనీయంగా పెరిగి కన్నీళ్లు తెప్పిస్తున్నాయి. వంటిట్లో అవసరమైన అత్యంత నిత్యావసర వస్తువుల్లో ఉల్లిపాయలు ఒకటి. రోజూ వంటల్లో దీనిని ఉపయోగిస్తూ ఉంటారు. ఇది లేనిది ఏ కూర కూడా వండటానికి కుదరదు. కొద్ది రోజుల క్రితం కిలో రూ.20కే లభించగా.. ఇప్పుడు రెట్టింపయ్యాయి.

### హైదరాబాద్‌లో ఉల్లి ధర ఎంతంటే..?

తెలుగు రాష్ట్రాల్లో ప్రస్తుతం కిలో ఉల్లి ధర రూ.40 నుంచి రూ.50 వరకు పలుకుతోంది. హైదరాబాద్‌లోని మెహిదీపట్నం రైతు బజార్‌లో చూస్తే సెప్టెంబర్ 2వ తేదీన కిలో ఉల్లిపాయలు రూ.40గా ఉండగా.. టమాట రూ.19, వంకాయ రూ.35, బెండకాయ రూ.35, పచ్చిమిర్చి రూ.37, కాకరకాయ రూ.26, బీరకాయ రూ.35, క్యాబేజీ రూ.15, బీన్స్ రూ.65, క్యారెట్ రూ.37, దొండకాయ రూ.23, చిక్కుడు కాయ రూ.35, బీట్ రూట్ రూ.32, ఆలుగడ్డ రూ.16, కీర రూ.18, దోస రూ.15, సొరకాయ రూ.9, పొట్లకాయ రూ.13, చామ రూ.25 వద్ద కొనసాగుతున్నాయి.

### విజయవాడలో కిలో ఉల్లి రూ.50

ఇక విజయవాడలోని రైతు బజార్లలో చూస్తే కిలో ఉల్లి రూ.48 పలుకుతోంది. టమాట రూ.30, వంగ రూ.24, బెండ రూ.16, పచ్చిమిర్చి రూ.32, కాకర రూ.28, క్యాబేజీ రూ.24, క్యారెట్ రూ.45, దొండకాయ రూ.28, బంగాళదుంప రూ.28, గోరుచిక్కుడు రూ.24, దోస రూ.16, చిక్కుళ్లు రూ.40, బీరకాయ రూ.24, చామదుంప రూ.34, కంద రూ.34, బీట్ రూట్ రూ.40, కీరదోస రూ.50, బీన్స్ రూ.94, క్యాప్సికం రూ.50, అలసందలు రూ.30, చిలకడదుంప రూ.46కు లభిస్తున్నాయి.

### భారత్‌లో సగటు ధర ఎంతంటే..?

భారత్‌లో సగటు కిలో ఉల్లి ధర రూ.49.59కి చేరుకుంది. 2025 సెప్టెంబర్ 2వ తేదీన కిలో ఉల్లి రూ.28.48గా ఉండగా.. ఇప్పుడు 74 శాతానికిపైగా పెరిగింది. అయితే ఉత్పత్తి వల్ల ఈ కొరత రాలేదని, రబీ కోత సమయంలో కురిసిన అకాల వర్షాలు పంటను దెబ్బతీశాయని చెబుతున్నారు. నిల్వ నష్టాల వల్ల మండీలకు చేరే నాణ్యమైన ఉల్లిపాయల పరిమాణం మరింత తగ్గిందని, దాని వల్లనే ధరలు పెరిగినట్లు చెబుతున్నారు. భారత్‌లో ఈ ఏడాది సుమారు సుమారు 307.37 లక్షల టన్నుల ఉల్లిపాయలు అయ్యాయి. అయితే ప్రస్తుత ధరల పెరుగుదలకు ఉత్పత్తి తగ్గడం కంటే. వాతావరణం వల్ల కలిగే నష్టంప్రధాన కారణంగా ఉంది.

# అధిష్ఠానం నిర్ణయం కోసం వేచి చూస్తున్నా

ముఖ్యులందరికీ అన్ని విషయాలు రాతపూర్వకంగానూ తెలియజేశానన్నారు.

### కుమార్తె వ్యాఖ్యలకు నన్ను బాధ్యురాలిని చేయొద్దు

కొండా సురేఖ కేసీ వేణుగోపాల్?ను కలవాల్సి ఉండగా, ఆయన అపాయింట్?మెంట్? దొరకలేదు. ఈ మేరకు ఆమె మీడియాతో మాట్లాడారు. ఖర్గేతో సమావేశమయ్యానని, కేసీ వేణుగోపాల్ అపాయింట్?మెంట్ దొరకలేదని తెలిపారు. తన కుమార్తె వ్యాఖ్యలతో తనకు సంబంధం లేదని అధిష్ఠానానికి చెప్పినట్లు వివరించారు. సుస్మితకు వివాహం అయిందని, ఆమె ఇండిపెండెంట్?గా ఉందన్నారు. కుమార్తె వ్యాఖ్యలకు తనను బాధ్యురాలిగా చేయొద్దని కోరానన్నారు. పార్టీలో చర్చించి ఏం నిర్ణయం తీసుకుంటారో తనకు తెలియదన్నారు.

మంత్రి పదవిలో కొనసాగించాలని కోరా తన భర్త, తాను బీసీలమని కొండా సురేఖ వివరించారు. తెలంగాణలో బీసీలు 60 శాతం ఉంటారన్నారు. కర్ణాటకలో ఇప్పటికే మహిళా మంత్రి లేరని విమర్శలు వస్తున్నాయన్నారు. మహిళలు స్వతంత్రంగా ఉండాలని రాహుల్‌గాంధీ చెబుతుంటారని గుర్తు చేశారు. సుస్మిత ఇప్పుడు మరో ఇంటి కోడలు, ఆమె ఏం మాట్లాడాలో తాను చెప్పనన్నారు. మంత్రిగా తన పనితీరు బాగుందని, తనపై ఎలాంటి అవినీతి ఆరోపణలు లేవని కొండా సురేఖ తెలిపారు. తనను పదవిలో కొనసాగించాలని, ఎలాంటి ఇబ్బంది కలిగించవద్దని కోరానన్నారు. తన గురించి పార్టీలో కొంతమందితో బలవంతంగా మాట్లాడించారని ఆరోపించారు. వారి వెనక ఎవరో ఉండి మాట్లాడించారన్నారు. మహిళా మంత్రి గురించి మాట్లాడిన వారికి కూడా షోకాజ్ నోటీసులు ఇవ్వాలని సురేఖ డిమాండ్ చేశారు.

అధిష్ఠానానికి నివేదిక సమర్పించిన టీపీసీసీ ఇటీవల గీసుకొండలో సీఎం రేవంత్ రెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిపై కొండా సురేఖ కుమార్తె సుస్మిత చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశమైన విషయం తెలిసిందే. కుమార్తె వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలని కొండా సురేఖకు టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ నోటీసులు ఇచ్చింది. క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవికి కొండా సురేఖ వివరణ ఇచ్చారు. అనంతరం కొండా సురేఖతో పాటు వనపర్తి వ్యవహారంలో ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డిపై రూపొందించిన నివేదికను కాంగ్రెస్ హైకమాండ్?కు టీపీసీసీ పంపింది. ఈ పరిణామాల నేపథ్యంలో మంత్రి దిల్లీకి వెళ్లారు. కొండా సురేఖ విషయంలో అధిష్ఠానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందోననే ఉత్కంఠ నెలకొంది.

పదవుల నుంచి తొలగించాలని సిఫార్సు మంత్రి కొండా సురేఖను పదవి నుంచి తొలగించాలని ఏఐసీసీకి పీసీసీ క్రమశిక్షణ కమిటీ సిఫార్సు చేసినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. ఇప్పటికే ప్రాథమిక నివేదిక ఇచ్చిన పీసీసీ క్రమశిక్షణ కమిటీ పూర్తి స్థాయి రిపోర్ట్?ను పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌కు అందించింది. పార్టీ గీతను దాటి వ్యవహరించిన నేతలపై చర్యలు తీసుకోవాలని నివేదికలో పేర్కొన్నట్లు క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి కొద్దిరోజుల క్రితం వివరించారు. ఈ నివేదికపైనే ఏఐసీసీ పెద్దలు ముఖ్యమంత్రి, పీసీసీ చీఫ్, ఇతర కీలక నేతలతో చర్చించింది.

# కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం

చేయాలని అంటున్న సీఎం, ఆయన రాజీనామా చేస్తే దిల్లీ నేతలే తట్టుకోలేకపోయారని, మీరు తట్టుకుంటారా? అని ప్రశించారు. సీఎం కోరిక మేరకే కేసీఆర్? 2028లో అసెంబ్లీకి ముఖ్యమంత్రిగా తిరిగివస్తారని తెలిపారు.

### ప్రజల పక్షాన పోరాటం

తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్?తో కలిసి మాజీ మంత్రి, శాసనసభాపక్ష ఉపనేత హరీశ్‌రావు ఛార్జ్‌షీట్?ను విడుదల చేశారు. పదేళ్ల పాటు కేసీఆర్ ఎంతో కష్టపడి దేశానికే తలమానికంగా తీర్చిదిద్దిన తెలంగాణ రాష్ట్రాన్ని రేవంత్ రెడ్డి సర్కారు పూర్తిగా కుప్పకూలుస్తోందని హరీశ్?రావు ఆక్షేపించారు. ప్రధాన ప్రతిపక్షంగా ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తామని అన్నారు. తెలంగాణను కేసీఆర్ కట్టిన ఇల్లు, పెట్టిన పొయ్యిలా ఇస్తే రేవంత్ రెడ్డి వ్యవస్థలన్నింటినీ ఆగం చేస్తున్నారని హరీశ్ రావు ధ్వజమెత్తారు. ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి, ప్రజల పక్షాన పోరాడేందుకే వారం రోజుల కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు.

### హామీల అమలులో

కాంగ్రెస్ పాలనలో జరిగిన అరాచకాలు, వ్యవస్థల నిర్వీర్యం, ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ఛార్జ్?షీట్‌ను ప్రజల ముందు ఉంచుతున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు. దేశంలోనే అగ్రగామిగా నిలిచిన వైద్య రంగం నేడు ప్రభుత్వ ఆసుపత్రుల్లో కనీసం మందులు కూడా దొరకని దీన స్థితికి దిగజారిందని ఆరోపించారు. పురోగమనం వైపు వేగంగా ప్రయాణం చేయాల్సిన రాష్ట్రం, తిరోగమనం వైపు పయనిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.

### బీఆర్ఎస్ పోరుబాట కార్యక్రమాలు

మూడో తేదీన రైతు సదస్సుల రూపంలో సాగునీరు, విద్యుత్, యూరియా, బీమా సమస్యలపై ఆందోళనలు నిర్వహిస్తారు. హైదరాబాద్‌లో 22ఏ నిషేధిత జాబితా భూముల సమస్యపై నిరసనలు చేపడతారు. మహిళలకు ఇచ్చిన హామీల అమలు వైఫల్యంపై నిరసన కార్యక్రమాలు రూ.2500 ఆర్థిక సాయం, కేసీఆర్ కిట్, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ అంశాలు లక్ష్యంగా నాలుగో తేదీన మహిళలు, వికలాంగులతో ప్రత్యేక సదస్సులు నిర్వహిస్తారు. హామీలు అమలు చేయని ప్రభుత్వానికి నిరసనగా వంటావార్పు చేపడతారు. ఐదో తేదీన విద్యార్థులు, యువతతో నియోజకవర్గ కేంద్రాల్లో భారీ ర్యాలీలు నిర్వహించి ఫీజు రీయింబర్స్‌మెంట్, జాబ్ క్యాలెండర్, యూత్ డిక్లరేషన్ అంశాలను ప్రస్తావిస్తారు.

ఆదిలాబాద్, సింగరేణి ప్రాంతాల్లో ప్రత్యేక నిరసన సదస్సులు చేపడతారు. ఆరో తేదీన హైదరాబాద్‌లో నగర సమస్యలపై ఆటోలతో భారీ ర్యాలీ నిర్వహిస్తారు. తాగునీరు, వీధిదీపాలు, ట్రాఫిక్, శాంతిభద్రతలపై పట్టణాల్లో పారిశుద్ధ్యం, పల్లెల సమస్యలపై గ్రామాల్లో నిరసన కార్యక్రమాలు చేపడతారు. ఏడో తేదీన ప్రజావాణి కేంద్రాల్లో కాంగ్రెస్ హామీల వైఫల్యంపై వినతిపత్రాలు ఇస్తారు. హామీల మోసంపై జిల్లా, మండల కేంద్రాల్లో ప్రభుత్వానికి ఫిర్యాదులు చేస్తారు. వారం రోజుల పోరాట కార్యక్రమాలపై అన్ని జిల్లా కేంద్రాల్లో ఎనిమిదో తేదీన ప్రెస్ మీట్లు నిర్వహించడంతో పాటు అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తారు. సెప్టెంబర్ పదో తేదీన ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల నిరసనలకు బీఆర్?ఎస్? సంఘీభావం ప్రకటించింది. ప్రజా సమస్యలు, ఎన్నికల హామీల అమలు వైఫల్యాలను ప్రధాన అస్త్రాలుగా చేసుకుని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయడమే లక్ష్యంగా బీఆర్?ఎస్ ఈ పోరుబాటను రూపొందించింది. మొత్తం కార్యక్రమాలను పార్టీ కేంద్ర కార్యాలయం ఎప్పటికప్పుడు సమన్వయం చేయడంతో పాటు ప్రతి కార్యక్రమంపై నివేదికలు తీసుకోనుంది.

## ఇన్‌స్టా రీల్స్ చూసి దొంగనోట్ల తయారీ..

టాస్క్‌ఫోర్స్ పోలీసులు రట్టు చేశారు. సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో నల్లగొండ జిల్లాకు చెందిన రమావత్ రాము, రమావత్ మోతిలాల్, రమావత్ గాంధీ, సుధీర్ కలిసి నకిలీ నోట్ల తయారీకి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసులో ముగ్గురిని అరెస్ట్ చేయగా.. మరో నిందితుడు పరారీలో ఉన్నట్లు వెల్లడించారు.ఇన్‌స్టాగ్రామ్‌లోని రీల్స్ ద్వారా నకిలీ నోట్లు తయారు చేసే విధానాన్ని తెలుసుకున్న నిందితులు.. రూ.500, రూ.200, రూ.100 నోట్లను తయారు చేసినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం రాత్రి వేళల్లో మద్యం దుకాణాలు, పాన్ డబ్బాల వద్ద నకిలీ నోట్లను చలామణి చేసినట్లు విచారణలో వెల్లడైందన్నారు.నకిలీ కరెన్సీ చలామణిపై సమాచారం అందడంతో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ.2,91,100 విలువైన నకిలీ కరెన్సీని స్వాధీనం చేసుకున్నారు. నకిలీ నోట్ల తయారీకి ఉపయోగించిన కలర్ ప్రింటర్, లామినేటర్, ఇంక్ డబ్బాలు, ఇతర ముడిసరుకులను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.అరెస్టయిన ముగ్గురు నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. సోషల్ మీడియాలో నకిలీ కరెన్సీ తయారీ లేదా చలామణికి సంబంధించిన కంటెంట్‌ను ప్రచారం చేసే వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని టాస్క్‌ఫోర్స్ అడిషనల్ డీసీపీ కేఎస్ రావు హెచ్చరించారు.

## పది చదివి..పెద్ద డాక్టర్లలా ఫోజులు

పరిధిలోని పేట్‌బషీరాబాద్, మేడ్చల్, జగద్గిరిగుట్ట, సూరారం, పటాన్‌చెరు, ఆర్సీపురం తదితర ప్రాంతాల్లో ఈ తనిఖీలు చేపట్టారు. ఈ దాడుల్లో ఎలాంటి వైద్య అర్హతలు లేకుండానే క్లినిక్‌లు నిర్వహిస్తూ రోగులకు చికిత్స అందిస్తున్న 10 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.బుచ్చయ్ (35), సుధాకర్‌చారి (61), అంజగౌడ్ (49), రమావత్ ప్రకాష్ (26), మేకల అక్షయ్ (35), నారాయణ (50), ప్రహ్లాద్ (55), కొనపాల బుచ్చిబాబు (50), శ్రీనివాస్‌రావు (47), గంగారాం (55) ఉన్నారు. నిందితులు ఇంటర్మీడియట్, పదో తరగతి విద్యార్హతలతోనే ఆర్ఎంపీ డాక్టర్లుగా చెలామణి అవుతూ క్లినిక్‌లు నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. కొన్ని క్లినిక్‌లలో బెడ్లు ఏర్పాటు చేసి చిన్నారులకు సైతం చికిత్స అందిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. వైద్య పరిజ్ఞానం, సరైన అర్హతలు లేకుండానే రోగులకు సెలైన్లు, ఐవీ ఫ్లూయిడ్స్ ఎక్కిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.దాడుల్లో 9 బీపీ మిషన్లు, 10 థర్మామీటర్లు, 10 స్టెతస్కోప్‌లు, వెయింగ్ మిషన్లు, వివిధ రకాల మందులు, సెలైన్ బాటిళ్లు, సిరంజీలు, ఎక్స్‌పైరీ అయిన మందులను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. నకిలీ వైద్యుల నిర్లక్ష్యంతో ప్రజల ప్రాణాలకు ముప్పు ఏర్పడే అవకాశం ఉందని పోలీసులు హెచ్చరించారు. అరెస్టు చేసిన నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. ప్రజలు వైద్యం కోసం సరైన విద్యార్హతలు, వైద్య ధ్రువపత్రాలు కలిగిన డాక్టర్లను మాత్రమే సంప్రదించాలని సూచించారు. తమ పరిసరాల్లో నకిలీ వైద్యులు క్లినిక్‌లు నిర్వహిస్తున్నట్లు గుర్తిస్తే వెంటనే పోలీసులకు లేదా వైద్య అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

## ఇరాన్ సైనిక స్థావరాలపై విరుచుకపడిన అమెరికా

### అతిపెద్ద దాడి ముందుందని ట్రంప్ వార్నింగ్

టీ మీడియా, సెప్టెంబర్ 2 , ఢిల్లీ బ్యూరో : పశ్చిమాసియాలో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ప్రతీకార దాడులతో అమెరికా, ఇరాన్? దళాలు విరుచుకుపడ్డాయి. ఇరాన్? సైనిక స్థావరాలు, రాడార్, కమ్యూనికేషన్? వ్యవస్థపై వైమానిక దాడులు చేసినట్లు అమెరికా సెంట్రల్? కమాండ్? పేర్కొంది. వీటితో పాటు సిరిక్‌లో జరుగుతున్న ఒక వివాహ వేడుకపై అమెరికా దళాలు దాడులు చేశాయి. సుమారు 50,000 మందికి పైగా అమెరికా సైనికులు ప్రస్తుతం పశ్చిమాసియా అంతటా విస్తరించి ఉన్నారని అమెరికా సెంట్రల్ కమాండ్? తెలిపింది. కమాడంర్? ఇన్? చీఫ్? విడుదల చేసే ఎలాంటి ఆదేశాల కోసమైన సిద్ధంగా ఉన్నామని ఎక్స్ పోస్టులో వెల్లడించింది. మరోవైపు, యూఎస్? దాడులను ఇరాన్? తీవ్రంగా ఖండించింది. దాడులకు మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించింది.

అతిపెద్ద దాడి ముందుంది

కాగా,హర్మూజ్ జలసంధి సమీపంలోని ఇరాన్ లక్ష్యాలపై వాషింగ్టన్ కొత్తగా దాడులు ప్రారంభించినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మంగళవారం ప్రకటించారు. జలసంధిలో సముద్ర మైన్‌లను అమర్చడానికి ఇరాన్ ప్రయత్నించినందుకు ప్రతీకారంగా ఈ దాడులు జరిపినట్లు ట్రంప్ ట్రూత్ సోషల్? పోస్టులో పేర్కొన్నారు. అతిపెద్ద దాడి జరగబోతుందని ఇరాన్‌ను హెచ్చరించారు. ఐఆర్‌జీసీ లక్ష్యంగా దాడులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. జోర్డాన్‌లోని తమ సైనిక స్థావరంపై ఇరాన్ ఎనిమిది క్షిపణులను ప్రయోగించినందుకు ప్రతీకారంగా ఈ దాడులు జరిగాయని చెప్పారు. ప్రస్తుతం ఆ జలసంధిలో ఎలాంటి మైన్లు లేవని స్పష్టం చేశారు.

## పోలీసుల కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్‌లో పత్రాలు లేని వాహనాలు స్వాధీనం



టీ మీడియా, సెప్టెంబర్ 2 ,భద్రాద్రి కొత్తగూడెం: జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు, భద్రాచలం డీఎస్పీ అరుణ్ కుమార్ పర్యవేక్షణలో దుమ్ముగూడెం, చర్ల పోలీస్ స్టేషన్ల సిబ్బంది సంయుక్తంగా దుమ్ముగూడెం మండలం సుజ్ఞానపురం గ్రామంలో తెల్లవారుజామున కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ ఆపరేషన్‌లో గ్రామంలోని పలు ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించగా, వివిధ ప్రాంతాల్లో గుర్తించిన అక్రమ గుడుంబా తయారీ కేంద్రాలను ధ్వంసం చేశారు. అలాగే సరైన, చెల్లుబాటు అయ్యే ధ్రువపత్రాలు లేని వాహనాలను గుర్తించి తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా భద్రాచలం డీఎస్పీ గారు గ్రామస్థులతో మాట్లాడి ఎన్డిపిఎస్ నేరాలు, అక్రమ మద్యం,గుడుంబా తయారీ, విక్రయాలు మరియు సైబర్ నేరాల వల్ల కలిగే నష్టాలు, వాటికి సంబంధించిన చట్టపరమైన పరిణామాలపై అవగాహన కల్పించారు. ఎవరైనా అనుమానాస్పదంగా లేదా చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, అక్రమ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని గ్రామస్థులకు సూచించారు. అదేవిధంగా గ్రామంలోని యువతకు పోలీస్ ఉద్యోగ నియామక అవకాశాలపై అవగాహన కల్పిస్తూ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అందిస్తున్న ఉచిత పోలీస్ ఉద్యోగ శిక్షణా కార్యక్రమాన్ని అర్హులైన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పోలీస్ నియామక పరీక్షలకు ప్రణాళికాబద్ధంగా సిద్ధమై మంచి అవకాశాలను అందిపుచ్చుకోవాలని యువతను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం ఎస్‌హెచ్‌ఓ రాజు వర్మ, చర్ల ఎస్‌హెచ్‌ఓ వెంకటప్పయ్య, ఎస్‌ఐలు నర్సిరెడ్డి, కేశవ, శ్యాం ప్రసాద్, జగన్మోహన్ చారి, పోలీస్ స్టేషన్ల సిబ్బంది పాల్గొన్నారు.

## గంజాయిని తరలిస్తున్న ఇద్దరిని అదుపులోకి




టీ మీడియా, సెప్టెంబర్ 2 ,అశ్వాపురం :భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గంజాయి అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగంపై పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఒడిశా రాష్ట్రంలోని కలిమెల నుంచి భద్రాచలం, మణుగూరు, ఏటూరునాగారం మీదుగా షిర్డీకి టాటా నెక్సాన్ కారులో భార్యాభర్తలు గంజాయిని అక్రమంగా తరలిస్తున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు ఉన్నతాధికారుల అనుమతితో అశ్వాపురం ఎస్‌ఐ రాజేష్ తన సిబ్బందితో కలిసి గొల్లగూడెం గ్రామ శివారులోని సీతారాం కెనాల్ బ్రిడ్జి వద్ద వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ సమయంలో టాటా నెక్సాన్ కారును ఆపి తనిఖీ చేయగా, కారు వెనుక డిక్కీలో అక్రమంగా తరలిస్తున్న 40 కిలోల 560 గ్రాముల నిషేధిత గంజాయి పట్టుబడింది. దీని విలువ సుమారు రూ. 20 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు. గంజాయిని తరలిస్తున్న వారిని అదుపులోకి తీసుకుని విచారించగా:అరబిందో బిశ్వాస్, కలిమెల పోలీస్ స్టేషన్ పరిధి, మల్కన్‌గిరి జిల్లా, ఒడిశా రాష్ట్రం.సుప్రియ బిశ్వాస్, వయస్సు 26 సంవత్సరాలు, అరబిందో బిశ్వాస్ భార్య. విచారణలో వారు కలిమెలలోని సాలబాగ్ గ్రామానికి చెందిన హరిశ్చంద్ర మిస్త్రీ, సుశాంత్ మండల్ అనే ఇద్దరి వద్ద నుంచి గంజాయిని తీసుకుని, షిర్డీలోని రోహిత్ యాబిన్ అనే వ్యక్తికి సరఫరా చేసేందుకు వెళ్తున్నట్లు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై అశ్వాపురం ఎస్‌ఐ రాజేష్ ఫిర్యాదు మేరకు అశ్వాపురం ఇన్‌స్పెక్టర్ ఎల్లయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. గంజాయి అక్రమ రవాణా వెనుక ఉన్న వ్యక్తులు, సరఫరా నెట్‌వర్క్‌పై కూడా దర్యాప్తు కొనసాగుతుందని తెలిపారు.
ఈ సందర్భంగా మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, గంజాయి అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగానికి పాల్పడే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## కారేపల్లిలో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

- కేక్ కట్ చేసి మిఠాయిల పంపిణీ

టీ మీడియా,సెప్టెంబర్02,సింగరేణి(కారేపల్లి): జనసేన పార్టీ అధినేత,ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను బుధవారం కారేపల్లిలో జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు ఘనంగా నిర్వహించారు. కారేపల్లి బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి,ప్రజలకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ అభిమానులు నినాదాలు చేశారు. అనంతరం కారేపల్లిలో జనసేన నాయకులు,కార్యకర్తలు,పవన్ కళ్యాణ్ అభిమానులు మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ సెంటర్‌తో పాటు ప్రధాన వీధుల మీదుగా ర్యాలీ కొనసాగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు ధరావత్ కళ్యాణ్,బానోతు కళ్యాణ్,బడుగుల శ్రీను,మొగిలిచర్ల రాంబాబు తదితరులు పాల్గొన్నారు



## మూకమామిడిలో వికసిత్ ప్లాన్ గ్రామసభ




టీ మీడియా, సెప్టెంబర్ 2 , ములకలపల్లి:వికసిత్ గ్రామ పంచాయతీ ప్లాన్ (విజిపిపి) లో భాగంగా బుధవారం మండలంలో మూకమామిడి గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి అధ్యక్షత గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వికసిత్ భారత్ - వికసిత గ్రామ్ (విబి జి రామ్ జి) పథకం ద్వారా రాబోయే మూడు సంవత్సరాలకు గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను గుర్తించి ప్రణాళిక తయారు చేయాలన్నారు. గ్రామస్తులందరూ తమకు అవసరమైన ఫారం ఫండ్,నీటి కుంటలు,చెరువులు ఇంకుడు గుంతలు, గ్రావెల్ సిసి రోడ్లు,డ్రైనేజీలు,ఉపాధి పనులలో ఏ ఏ పనులు చేపడతారో ఆ పనులను తెలియజేయాలని కోరారు. గుర్తించిన పనులకు పూర్తి నివేదిక తయారు చేసి పరిపాలన మంజూరుకు పంపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజిపిపి ఈ సి.మురళి పథకం ఉద్దేశ్యాలను వివరించారు. ఈ గ్రామసభలో పంచాయతీ కార్యదర్శి దోమల అరుణ్ కుమార్,టి.ఏ తాటి సత్యం, ఉప సర్పంచ్ కురసం సీత, వార్డు మెంబర్లు భూక్యా మంగమ్మ,బచ్చల చైతన్య కుమారి,తానం పావని,భూక్యా అశోక్,ఉపాధి హామీ మెట్లు రింగు బాలకృష్ణ,రవి,గోపాలరావు,రామజోగి,వెంకటేష్ మరియు నాయకులు వట్టం శ్రీను,పాపారావు,గ్రామ పెద్దలు,యువకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి -జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్



టీ మీడియా, సెప్టెంబర్ 2 , భద్రాద్రి కొత్తగూడెం :జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులకు సైబర్ నేరాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్న కొద్దీ సైబర్ నేరాల రూపాలు కూడా మారుతున్నాయని, ముఖ్యంగా విద్యార్థులు, యువత సోషల్ మీడియా, ఆన్‌లైన్ సేవలను వినియోగించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరగాళ్లు డిజిటల్ అరెస్ట్ పేరుతో భయపెట్టడం, నకిలీ పోలీస్ లేదా ప్రభుత్వ అధికారులుగా పరిచయం చేసుకోవడం, పెట్టుబడులపై అధిక లాభాలు వస్తాయని నమ్మించి మోసం చేయడం, నకిలీ యాప్‌లు, లింకుల ద్వారా డబ్బులు కాజేయడం వంటి మోసాలకు సైబర్ నెరగాళ్లు పాల్పడుతున్నారని వివరించారు. ఇలాంటి మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు తమ వ్యక్తిగత వివరాలు, ఫొటోలు, వీడియోలు, పాస్‌వర్డ్‌లు, ఓటిపిలు తదితర సమాచారాన్ని అపరిచితులతో పంచుకోవద్దని, అనుమానాస్పద లింకులపై క్లిక్ చేయవద్దని సూచించారు. సోషల్ మీడియాలో పరిచయం లేని వ్యక్తులతో చాటింగ్ చేయడం, వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవడం వల్ల ఫొటో మార్ఫింగ్, ఆన్‌లైన్ వేధింపులు వంటి సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని తెలియజేశారు.

## వైఎస్సార్ వర్ధంతి వేడుకలు



టీ మీడియా, సెప్టెంబర్ 2 ,ఆళ్లపల్లి :దివంగత ముఖ్యమంత్రి, సమైక్యాంధ్రప్రదేశ్ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన మహానేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని ఆళ్లపల్లి మండల కేంద్రంలో మండల అధ్యక్షులు వాసం శ్రీకాంత్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నివాళులర్పించారు. ఈ రోజు ఆళ్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. 'వైఎస్ రాజశేఖర్ రెడ్డి అమర్ రహే' అంటూ చేసిన నినాదాలతో పరిసర ప్రాంతాలు మారుమోగాయి. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు వాసం శ్రీకాంత్ మరియు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ... సంక్షేమ పథకాలకు ఆద్యుడిగా, ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, 108 సేవలు, ఫీజు రీయింబర్స్మెంట్ వంటి విప్లవాత్మక పథకాలతో వైఎస్సార్ పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపారని గుర్తుచేసుకున్నారు. రైతాంగ సంక్షేమానికి ఆయన చేసిన కృషి అనితరసాధ్యమని, నేటికీ ఆయన ప్రవేశపెట్టిన పథకాలు ప్రజల గుండెల్లో నిలిచిపోయాయని కొనియాడారు. వైఎస్సార్ ఆశయాల సాధనకు కాంగ్రెస్ శ్రేణులంతా కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు యువజన నాయకులు మహిళా కార్యకర్తలు పలుగున్నారు

## మస్య లు పరిష్కరించాలంటూ ఐ. టి.డి. ఎ ఎదుట ధర్నా



టీ.మీడియా,సెప్టెంబర్2,చింతూరు:పోలవరం ముంపు నిర్వాసితుల కు తక్షణమే పరిహారం అందించాలని, పునరావాసనికి తరలించే సమయానికి 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరికీ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి ఇవ్వాలని, అన్ని కులాలవారికి ఒకే రకమైన ప్యాకేజి ఇవ్వాలని అసయిండ్ భూములకు కూడా పరిహారం ఇవ్వాలని కోరుతూ ధర్నా చేసారు .నిర్వాసితులు కోరిన చోటే పునరావాసం కల్పించాలని, వన్ టైం సెటిల్ మెంట్ రద్దు చేయాలని, కొత్తపల్లి దగ్గర వద్దని తమకు నచ్చలేదని కోరిన చోట పునరావాసం కాల్పించాలని కోరుతూ పి ఓ కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో పోలవరం వి. ఆర్. పురం వడ్డీగూడెం గ్రామాల ముంపు నిర్వాసితులు పాల్గొన్నారు.

## సీతారామ జలాలు సింగరేణికి పారించాలి

- సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కొండబోయిన నాగేశ్వరరావు



టీ మీడియా,సెప్టెంబర్02,సింగరేణి(కారేపల్లి): సీతారామ ప్రాజెక్టు జలాలను సింగరేణి మండలానికి తీసుకొచ్చి రైతాంగానికి సాగునీరు అందించేందుకు ఎమ్మెల్యేతో పాటు ఇతర ప్రజాప్రతినిధులు గట్టి ప్రయత్నం చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కొండబోయిన నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. సీపీఎం సీనియర్ నాయకుడు,రైతు నేత పాటి వెంకటి 14వ వర్ధంతి కార్యక్రమాన్ని బుధవారం చీమలపాడు గ్రామంలో నిర్వహించారు. యనమనగండ్ల రవి అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో కొండబోయిన నాగేశ్వరరావు మాట్లాడారు. రైతాంగ సమస్యలతో పాటు గిరిజనులు,వ్యవసాయ కూలీలు,పోడు రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ప్రజలను సమీకరించి అలుపెరుగని పోరాటాలు నిర్వహించిన నాయకుడు పాటి వెంకటి అని కొనియాడారు. వెంకటి స్ఫూర్తితో ప్రజా సమస్యలపై ప్రజలను సమీకరించి భవిష్యత్తులో మరిన్ని ఉద్యమాలు చేపట్టాలని,అదే ఆయనకు అందించే నిజమైన నివాళి అవుతుందని నాగేశ్వరరావు పేర్కొన్నారు. అంతకుముందు పాటి వెంకటి చిత్రపటానికి నాయకులు,కుటుంబ సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థూపం వద్ద సీపీఎం జెండాను ఎగురవేశారు. పాటి వెంకటి ఆశయాలను సాధిస్తామని నినాదాలు చేస్తూ గ్రామంలో ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో వజ్జా రామారావు,అజ్మీర శోభన్‌బాబు,వల్లబోయిన కొండలరావు,ఎర్రిపోతు భద్రయ్య,మన్నెం బ్రహ్మయ్య,పాటి రంగయ్య,రాచబంటి పుల్లయ్య,పోతురాజు చందర్రావు,షేరు లలితమ్మ, మాచర్ల రమేష్,తారావత్ వినోద్‌కుమార్,షేర్ వెంకటేశ్వర్లు,రాచర్ల రణధీర్,హనుమ,విజయ్,భారతలక్ష్మి,పాటి వెంకటి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శిరీష మృతికి బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలి

- ఐద్వా వైరా డివిజన్ అధ్యక్షురాలు ఉమావతి



టీ మీడియా,సెప్టెంబర్02,సింగరేణి(కారేపల్లి):ఆదివాసీ గిరిజన యువతి ఊకె శిరీష మృతికి కారణమైన వారిని గుర్తించి,సమగ్ర దర్యాప్తు జరిపి చట్టప్రకారం కఠినంగా శిక్షించాలని ఐద్వా వైరా డివిజన్ అధ్యక్షురాలు కొండబోయిన ఉమావతి డిమాండ్ చేశారు. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టి వారికి పూర్తి భద్రత కల్పించేలా ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపట్టాలని కోరారు. బుధవారం కారేపల్లిలో సూరపాక ధనమ్మ అధ్యక్షతన జరిగిన ఐద్వా సమావేశంలో ఉమావతి మాట్లాడారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం చౌటుగూడెం గ్రామానికి చెందిన ఊకె శిరీష తుక్కుగూడలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో నర్సుగా పనిచేస్తున్న సమయంలో దారుణ ఘటనకు గురై మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. శిరీషపై అత్యాచారం చేసి హత్య చేశారనే ఆరోపణలపై పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు జరిపి,ఘటన వెనుక ఉన్న వాస్తవాలను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. మహిళలపై అత్యాచారాలు,హత్యలు,వేధింపుల ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయని ఉమావతి పేర్కొన్నారు. మఈ కార్యక్రమంలో కేశగాని నీలిమ,చల్ల మల్లమ్మ,బానోతు సరోజిని,సోమందుల నాగమణి,పాయం వరలక్ష్మి, వజా లక్ష్మి,అజ్మీర జ్యోతి,పోతర్ల సునీత,బొమ్మల ధనమ్మ,సరూపరాణి,రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు యూనిఫాం,స్పోర్ట్స్ డ్రెస్‌ల పంపిణీ



టీ మీడియా,సెప్టెంబర్02,సింగరేణి(కారేపల్లి):ఖమ్మం జిల్లా సింగరేణి మండలం అప్పాయిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని భిక్యాతండా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం అందించిన యూనిఫాంలతో పాటు స్పోర్ట్స్ డ్రెస్‌లను బుధవారం పంపిణీ చేశారు. ఖమ్మంకు చెందిన ఎవర్ గ్రీన్ ప్రాజెక్ట్ రియల్ ఎస్టేట్ వారి ఆర్థిక సహకారంతో స్పోర్ట్స్ డ్రెస్‌లను అందజేశారు. సహకారం అందించిన పర్సగాని నాగేశ్వరరావు,దావా సత్యనారాయణలను గ్రామపంచాయతీ పాలకవర్గం అభినందించింది. ఈ కార్యక్రమంలో దుగ్గిరాల జయరాజు, సర్పంచ్ దండు ప్రవీణ్,పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణి,కాంప్లెక్స్ హెచ్‌ఎం సాల్మన్ రాజ్,హెచ్‌ఎం వనజరాణి,శోభారాణి,డాక్టర్ బిందు,బిచ్చ నాయక్,వార్డు సభ్యులు మాలోత్ విజయ,వంకుడోత్ రమేష్,సీసీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై ఎర్రజెండాతో ఉద్యమిస్తాం

- సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కే.నాగేశ్వరరావు




టీ మీడియా,సెప్టెంబర్02,సింగరేణి(కారేపల్లి): కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు,420 హామీలను అమలు చేయడంలో విఫలమైందని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కొండబోయిన నాగేశ్వరరావు విమర్శించారు.అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం,వెయ్యి రోజుల పాలనలోనూ హామీలను పూర్తిస్థాయిలో నెరవేర్చలేదని ఆరోపించారు.బుధవారం సీపీఎం సింగరేణి మండల కమిటీ సభ్యులు,శాఖ కార్యదర్శుల సమావేశం పండగ కొండయ్య అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ రెండు లక్షల ఉద్యోగాల భర్తీ,పెన్షన్ల పెంపు,కల్యాణలక్ష్మి--షాదీ ముబారక్‌కు ప్రకటించిన అదనపు సాయం,నిరుద్యోగ భృతి తదితర హామీలు పూర్తిస్థాయిలో అమలు కాలేదన్నారు.ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి లబ్ధిదారులకు బిల్లులు సకాలంలో అందడం లేదని,రెండో దశ ఇళ్ల హామీ అమలులోనూ జాప్యం జరుగుతోందని ఆరోపించారు.సీతారామ ప్రాజెక్టు ద్వారా సింగరేణి మండలానికి సాగునీరు అందించాలన్న రైతుల ఆకాంక్ష ఇంకా నెరవేరలేదన్నారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఎం ఆధ్వర్యంలో ఎర్రజెండాతో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని నాగేశ్వరరావు హెచ్చరించారు.ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి కె.నరేంద్ర,డివిజన్ కమిటీ సభ్యులు వజ్జా రామారావు,కె.ఉమావతి,రేగళ్ల మంగయ్య,అజ్మీర శోభన్‌బాబు,జి.వెంకన్న,ఎండీ ఇస్మాయిల్,శాఖ కార్యదర్శులు కురసం శ్రీను,దార్ల బాబు,ఎజ్జు ఏసురత్నం తదితరులు పాల్గొన్నారు.

# నిత్యావసర ధరలను తగ్గించాలి

- మాస్‌లైన్ ఆధ్వర్యంలో నిరసన




టీ మీడియా,సెప్టెంబర్02,సింగరేణి(కారేపల్లి):పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించి సామాన్య ప్రజలపై ఆర్థిక భారాన్ని తగ్గించాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఆవుల అశోక్,ఖమ్మం డివిజన్ కార్యదర్శి టి.ఝాన్సీ డిమాండ్ చేశారు.పార్టీ జిల్లా కమిటీ పిలుపు మేరకు బుధవారం కారేపల్లి సెంటర్‌లో కార్యకర్తలు ప్రదర్శన నిర్వహించి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వంటనూనె,బియ్యం, పప్పులు,చక్కెర,కూరగాయలతో పాటు పెట్రోల్,డీజిల్,వంటగ్యాస్ ధరలు పెరిగి సామాన్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.ధరలను నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. కార్పొరేట్ సంస్థలు భారీగా సరుకులను నిల్వ చేసి కృత్రిమ కొరత సృష్టిస్తున్నాయని ఆరోపిస్తూ,అక్రమ నిల్వలను అరికట్టాలని డిమాండ్ చేశారు.కారేపల్లి మండలంలో కోతుల బెడదతో పంటలు నష్టపోతున్నాయని,వాటి నియంత్రణకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు.ఇందిరమ్మ ఇళ్లు పూర్తి చేసిన లబ్ధిదారులకు పెండింగ్‌లో ఉన్న ఫైనల్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో సీనియర్ నాయకుడు గుగులోత్ తేజానాయక్,మండల కార్యదర్శి గుమ్మడి సందీప్,సహాయ కార్యదర్శి రాకేష్,అనసూర్య,సత్తిరెడ్డి,దోమల సీత,శ్రీను,సక్రు,రావుల నాగేశ్వరరావు,వెంకటేశ్వర్లు,బుచ్చయ్య,గుమ్మడి ఎర్రయ్య,సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

# వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి



టీ.మీడియా.సెప్టెంబర్2.చింతూరు: మాజీముఖ్యమంత్రిడాక్టర్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతిని చింతూరులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకత్వంలో ఘనంగా నిర్వహించారు. వర్ధంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని చింతూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున మోటారు సైకిళ్లతో చట్టి నుండి చింతూరు వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పార్టీ నాయకులందరూ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం మాజీ రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు చిచ్చుడి మురళి మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి మహనీయుడని ప్రతి వాడి గుండెల్లో ఇప్పటికీ రాజశేఖర్ రెడ్డి బతికే ఉన్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ సవలం అమల, వైస్ ఎంపీపీ ఎడమర్జున్,మాజీ సర్పంచులు, మాజీ వార్డు మెంబర్లు, మండల ముఖ్యనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నమ్మించి నట్టేట ముంచారు!




- కిలాడీ దంపతుల క్రైమ్ స్టోరీ

టీ మీడియా, సెప్టెంబర్ 2 ,హైదరాబాద్ బ్యూరో : అమాయక ప్రజలను నమ్మించడమే పెట్టుబడిగా.. అమాయకత్వమే ఆసరాగా సామాన్యులను నట్టేట ముంచారు కిలాడి దంపతులు. నెలనెలా అధిక వడ్డీలు ఇస్తాం అని, మా దగ్గర డబ్బులు పెడితే మీ భవిష్యత్తు బంగారమే అంటూ కాయ కష్టం చేసి డబ్బులు కూడా బెట్టుకున్న వారిని నమ్మబలికారు. తీరా నమ్మి కోట్ల రూపాయలు చేతిలో పెట్టాక రాత్రికి రాత్రే బోర్డు తిప్పేశారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. మెదక్ జిల్లా పాపన్నపేట మండలం చిత్రియాల గ్రామంలో ఈ దారుణం వెలుగుచూసింది. నిజామాబాద్ జిల్లాకు చెందిన గౌతమ్, ప్రవళిక అనే భార్యాభర్తలు గత కొన్నేళ్ల క్రితం చిత్రియాల గ్రామానికి వచ్చారు. ఇక్కడ ఒక కిరాణ షాప్ నడుపుతూ స్థానికులతో ఎంతో కలుపుగోలుగా ఉంటూ అందరి నమ్మకాన్ని సంపాదించారు. వ్యాపారాల్లో పెట్టుబడులు పెడుతున్నామని, తమ వద్ద డబ్బులు దాచుకుంటే ఎక్కడా లేని విధంగా అధిక వడ్డీలు ఇస్తామని అమాయక ప్రజాలను బాగా నమ్మబలికారు. మొదట్లో కొందరికి అనుకున్న సమయానికి వడ్డీలు చెల్లించి నమ్మకం కుదిర్చారు. దాంతో గ్రామంలోని సామాన్యులు, రైతులు, మహిళలు తాము కష్టపడి దాచుకున్న సొమ్మును, భూములు అమ్మగా వచ్చిన డబ్బును నమ్మి ఈ కిలాడి దంపతుల చేతిలో పెట్టారు. ఇలా దాదాపు 3 కోట్ల రూపాయల వరకు వసూలు చేశారు ఈ కిలాడి దంపతులు. అమాయక ప్రజల నుండి వసూలు చేసిన కోట్ల రూపాయలతో ఈ కిలాడి దంపతులు లగ్జరీ జీవితాన్ని అలవాటు చేసుకున్నారు. బాధితుల సొమ్ముతో హైదరాబాద్ పరిసరాల్లో విలాసవంతమైన అపార్ట్‌మెంట్లు, భారీగా వ్యవసాయ భూములను కొనుగోలు చేశారు. అయితే రేపటి రోజున ఏవైనా లీగల్ సమస్యలు వస్తే తమ ఆస్తులు జప్తు కాకుండా ఉండేందుకు ఈ ఘరానా దంపతులు ముందే స్కెచ్ వేశారు.తాము కొనుగోలు చేసిన అపార్ట్‌మెంట్లు, భూములను తమ పేర్లపై కాకుండా తమ కుటుంబ సభ్యుల పేర్లపై రిజిస్ట్రేషన్ చేయించి సేఫ్ గేమ్ ఆడారు. డబ్బులు ఇచ్చిన బాధితులు కొన్ని రోజులుగా తమ వడ్డీలు, అసలు డబ్బులు ఇవ్వాలని ఒత్తిడి చేయడం ప్రారంభించారు. దీంతో రోజురోజుకూ ఒత్తిడి పెరుగుతుండటంతో ఈ కిలాడి దంపతులు అసలు రంగు బయటపెట్టారు. రాత్రికి రాత్రే ఎవరికీ చెప్పకుండా ఇంటికి తాళం వేసి, ఊరు వదిలి పరారయ్యారు. తెల్లవారి లేచి చూసేసరికి ఇల్లు ఖాళీగా ఉండటంతో బాధితులు లబోదిబోమంటూ పాపన్నపేట పోలీస్ స్టేషన్‌కు పరుగులు తీశారు.తమకు న్యాయం చేయాలంటూ పోలీసులకు ఫిర్యాదు చేశారు..అయితే విచారణలో మరో షాకింగ్ నిజం బయటపడింది. ఈ కిలాడి దంపతులు గతంలో నిజామాబాద్ జిల్లాలోనూ ఇదే తరహాలో నమ్మించి సుమారు 2 కోట్ల రూపాయలతో పరార్ అయినట్టు సమాచారం అందుతోంది.

# ప్రైవేటు ఉపాధ్యాయులకు ధ్యాన శిక్షణ

- ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రత్యేక కార్యక్రమం



టీ మీడియా,సెప్టెంబర్02,సింగరేణి(కారేపల్లి): ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులకు ప్రత్యేక ధ్యాన శిక్షణ కార్యక్రమాన్ని గురువారం మధ్యాహ్నం 2 గంటలకు కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించనున్నట్లు ఎంఈఓ దుగ్గిరాల జయరాజు,కారేపల్లి పిరమిడ్ సేవాదళ్ అధ్యక్షురాలు ముక్కా స్వరాజ్యలక్ష్మి తెలిపారు.బ్రహ్మర్షి పితామహ పత్రీజీ స్ఫూర్తితో కారేపల్లి పిరమిడ్ సేవాదళ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఉపాధ్యాయులు నిత్యం విద్యార్థుల బోధనతో పాటు అనేక బాధ్యతలు నిర్వర్తిస్తున్న నేపథ్యంలో మానసిక ప్రశాంతత,ఏకాగ్రత,సానుకూల ఆలోచనా విధానాన్ని పెంపొందించుకోవడంలో ధ్యానం దోహదపడుతుందని నిర్వాహకులు తెలిపారు.ఉద్యోగ,కుటుంబ బాధ్యతలతో ఎదురయ్యే ఒత్తిడిని తగ్గించుకోవడంతో పాటు బోధనలో మరింత ఏకాగ్రత సాధించేందుకు ధ్యానం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమ ప్రధాన ఉద్దేశమన్నారు.చదువుపై ఏకాగ్రత పెంపొందించుకోవడం,ప్రశాంతంగా ఆలోచించడం,ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగడం వంటి అంశాలపై విద్యార్థులకు ఉపాధ్యాయులు మార్గనిర్దేశం చేసే విధానాన్ని శిక్షణలో వివరించనున్నట్లు తెలిపారు.ఈ ధ్యాన శిక్షణ కార్యక్రమానికి పిరమిడ్ సేవాదళ్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ పరమేశ్వర్ రెడ్డి,పీఎంసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆనంద్ బుద్ధ, భూపతిరాజు హనుమంతరావు,రమేష్ తదితరులు హాజరై ధ్యానం ప్రాధాన్యత,ఆచరణ విధానం,విద్యార్థులకు ధ్యానాన్ని బోధించే పద్ధతులపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.కారేపల్లి మండల పరిధిలోని ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని గురువారం మధ్యాహ్నం 2 గంటలకు కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించే ధ్యాన శిక్షణ కార్యక్రమంలో పాల్గొనాలని ఎంఈఓ దుగ్గిరాల జయరాజు,కారేపల్లి పిరమిడ్ సేవాదళ్ అధ్యక్షురాలు ముక్కా స్వరాజ్యలక్ష్మి కోరారు.

# 1000 రోజుల పాలనపై కందాల ఫైర్

టి మీడియా ఖమ్మం కూసుమంచి:పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఖమ్మం జిల్లా పాలేరు జలాశయం పరిసర ప్రాంతాల్లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'మహా ధర్నా'లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఆరు గ్యారెంటీలను, ఎన్నికల హామీలను నెరవేరుస్తామని చెప్పిన కాంగ్రెస్, ప్రభుత్వం ఏర్పడి 1,000 రోజులు గడుస్తున్నా ప్రజలకు ఇచ్చిన ఒక్క మాటను కూడా నిలబెట్టుకోలేకపోయిందని ఆరోపించారు. ఓట్ల కోసం కాంగ్రెస్ పార్టీ చెప్పినవన్నీ అబద్ధపు హామీలని తేలిపోయిందని, పాలేరు ప్రజల నోట్లో మట్టికొట్టేలా ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన అభయహస్తం గ్యారెంటీలు కేవలం ఓట్లు దండుకోవడానికేనని విమర్శించారు.



# కార్దుంగ్లా ఛాలెంజ్‌కు తెలంగాణ పోలీస్ రన్నర్‌కు లెఫ్టినెంట్ గవర్నర్ అభినందనలు



: ప్రపంచంలోని అత్యంత క్లిష్టమైన హై ఆల్టిట్యూడ్ అల్ట్రా రన్‌లలో ఒకటైన కార్దుంగ్లా ఛాలెంజ్ 72 కిలోమీటర్ల రన్లో పాల్గొనేందుకు దేశ, విదేశాల నుంచి లడఖ్‌కు చేరుకున్న రన్నర్లను లడఖ్ కేంద్రపాలిత ప్రాంత లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ వినై కుమార్ సక్సేనా అభినందించారు.ఈ సందర్భంగా తెలంగాణ పోలీస్‌కు చెందిన అల్ట్రా రన్నర్ పిల్లి రాజును లెఫ్టినెంట్ గవర్నర్ ప్రత్యేకంగా అభినందించారు. రాజు ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 400కు పైగా రన్నింగ్ ఈవెంట్లలో పాల్గొన్న విషయం తెలుసుకున్న గవర్నర్ ఆయనను అభినందించారు. ముఖ్యంగా 100 కిలోమీటర్లు, 70 కిలోమీటర్లు, 60 కిలోమీటర్ల వంటి అల్ట్రా రన్‌లను విజయవంతంగా పూర్తి చేసిన ఆయన ప్రతిభను గుర్తు చేస్తూ ప్రశంసించారు.పిల్లి రాజులో కనిపిస్తున్న పట్టుదల, క్రమశిక్షణ, ఫిట్‌నెస్‌పై ఉన్న అంకితభావం తనను ఆకట్టుకున్నాయని గవర్నర్ పేర్కొన్నట్లు రాజు తెలిపారు. తెలంగాణ గొప్ప రాష్ట్రం అని, అక్కడి ప్రజల్లో పట్టుదల, కష్టపడే తత్వం ఎక్కువగా ఉంటుందని గవర్నర్ ప్రశంసించినట్లు చెప్పారు.సెప్టెంబర్ 11న జరగనున్న 72 కిలోమీటర్ల కార్దుంగ్లా ఛాలెంజ్ రన్‌కు ముందు తగినంత విశ్రాంతి తీసుకోవడంతో పాటు మంచి ఆహారం తీసుకుని శరీరాన్ని సిద్ధం చేసుకోవాలని గవర్నర్ సూచించినట్లు పిల్లి రాజు తెలిపారు. భవిష్యత్తులోనూ మరిన్ని ప్రతిష్ఠాత్మక రన్నింగ్ ఈవెంట్లలో పాల్గొని తెలంగాణకు మంచి పేరు తీసుకురావాలని గవర్నర్ ఆకాంక్షించినట్లు రాజు వెల్లడించారు.తెలంగాణ పోలీస్‌లో విధులు నిర్వహిస్తూ దేశవ్యాప్తంగా రన్నింగ్ ఈవెంట్లలో పాల్గొంటూ ఆరోగ్యం, ఫిట్‌నెస్‌పై ప్రజల్లో అవగాహన కల్పించడమే తన లక్ష్యమని పిల్లి రాజు తెలిపారు.

# వైయస్సార్ చిత్రపటానికి నివాళి



టీ మీడియా, సెప్టెంబర్ 2, రామకృష్ణాపూర్:క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు వొడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా బుధవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డి, శ్రీనివాస్ మాట్లాడుతూ వైఎస్సార్ రైతులకు ఉచిత కరెంటు,ఆరోగ్యశ్రీ,ఫీజు రీయింబర్స్మెంట్,ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలతో ప్రజల గుండెల్లో నిలిచారని అన్నారు.వైఎస్సార్ ఆశయాలతోనే సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతు రుణమాఫీ,రైతు భరోసా, మహిళలకు ఫ్రీ బస్సు,రూ.500 కే గ్యాస్,సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు వంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్లు, మహిళా నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు.

## పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



టీ.మీడియా,సెప్టెంబర్2,చింతూరు:జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని చింతూరు మండల కేంద్రంలో జనసేన పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. చింతూరు నడిసెంటర్లో కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్ కి జనసేన నాయకులు, వీర మహిళలు, జనసైనికులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చింతూరు మండల కమిటీ నాయకులు తీగల కవిత, పయ్యాల నాగేశ్వరరావు, బేడే సతీష్ మాట్లాడుతూ. పవన్ కళ్యాణ్ వ్యక్తిగత పదవులు, ప్రయోజనాలను ఆశించకుండా ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ, అంచెలంచెలుగా జనసేన పార్టీని బలోపేతం చేసి ప్రజల విశ్వాసాన్ని చూరగొన్న గొప్ప నాయకుడని కొనియాడారు. ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతూ, ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తూ, యువతలో సేవా స్ఫూర్తిని నింపిన ప్రజానాయకుడు పవన్ కళ్యాణ్ ని అన్నారు. సమాజం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ఆయనకు ఆయురారోగ్యాలు, సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం కలగాలని, రాష్ట్ర ప్రజలకు మరింత సేవ చేసే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల నాయకులు, సీనియర్ నాయకులు, వీర మహిళలు, జనసైనికులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## యువకుడు ఆత్మహత్య



టీ మీడియా, సెప్టెంబర్ 2, రామకృష్ణాపూర్: క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ భగత్ సింగ్ నగర్ లో ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు.మృతుడు పిన్నింటి మహేందర్ (39), తండ్రి బుచ్చిరాజయ్య, భగత్ సింగ్ నగర్, రామకృష్ణాపూర్. ప్రైవేట్ ఉద్యోగి.కుటుంబ సభ్యుల కథనం ప్రకారం మృతుడు మద్యానికి అలవాటు పడ్డాడని, వివాహ సంబంధాలు విఫలం కావడం, ఆస్తి విషయంలో తల్లిదండ్రులతో గొడవ జరిగినట్లు తెలిపారు.రాత్రి ఇంటి బయట వరండాలో నిద్రించిన మృతుడు, తండ్రి నైట్ డ్యూటీకి వెళ్లేందుకు పిలిచినా స్పందించకపోవడంతో చూడగా షెడ్ లో ఉరి వేసుకుని కనిపించాడని ఫిర్యాదులో పేర్కొన్నారు.మృతుడి తండ్రి బుచ్చిరాజయ్య (59) ఫిర్యాదు మేరకు ఆర్కెపి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## మాజీ సిఎం వర్ధంతిలోనివాళులు



టీ మీడియా, సెప్టెంబర్ 2, పెబ్బేరు:వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణములోనీ సుభాష్ చౌరస్తాలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై ఎస్ రాజశేఖర రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా బుధవారం పెబ్బేరు కాంగ్రెస్ పార్టీ పట్టణ మండల నాయకులు అభిమానులు ఆయనకు ఘనంగా నివాళులర్పించారు పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ సుమిత్రా ఎల్లారెడ్డి మండల అధ్యక్షుడు రామ్ రెడ్డి పట్టణ అధ్యక్షుడు కొంచెం దయాకర్ రెడ్డి కౌన్సిలర్లు జమ్మలమ్మ తాటికొండ కృష్ణ భాగ్యలక్ష్మి శివ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యూత్ కమిటీ సభ్యులు పెబ్బేరు పట్టణ ఎస్సీ సెల్ నాయకులు వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ సంక్షేమ పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు నింపిన మహోన్నత నేత వైఎస్సార్ అని నాయకులు కొనియాడారు ఉచిత విద్యుత్ ఆరోగ్యశ్రీ 108 సర్వీసులు ఫీజు రీయింబర్స్మెంట్ పక్కా ఇళ్ల నిర్మాణం వంటి చారిత్రాత్మక పథకాలు ఆయనను ప్రజల మనస్సుల్లో చిరస్థాయిగా నిలిపాయని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని మహానేతకు నివాళులర్పించారు.

## వార్డు సభ్యుడికి చెప్పకుండానే గ్రామసభ

- **నిర్వాకంపై వార్డు ఆగ్రహం**



టిమీడియా, సెప్టెంబర్ 1, కురవి:కురవి మేజర్ గ్రామపంచాయతీలో బుధవారం ఉపాధి హామీ పథకంపై నిర్వహించిన గ్రామసభకు తనకు సమాచారం ఇవ్వలేదని 13వ వార్డు సభ్యుడు రాగం వీరభద్రం ఆరోపించారు. గ్రామపంచాయతీలో అధికారికంగా నిర్వహించే కార్యక్రమాలపై సంబంధిత వార్డు సభ్యులకు ముందస్తుగా సమాచారం ఇవ్వాల్సిన బాధ్యత పంచాయతీ కార్యదర్శిపై ఉందని ఆయన పేర్కొన్నారు.అయితే, పంచాయతీ కార్యదర్శి రాజేష్ తనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా గ్రామసభ నిర్వహించడం నిబంధనలకు విరుద్ధమని వీరభద్రం మండిపడ్డారు. ప్రజల ద్వారా ఎన్నికైన వార్డు సభ్యుడిగా తనకు కనీస సమాచారం ఇవ్వకపోవడం తనను అవమానించడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు.పంచాయతీరాజ్ నిబంధనలను పక్కనపెట్టి అధికారులు వ్యవహరించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించిన ఆయన, ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరనున్నట్లు తెలిపారు. గ్రామపంచాయతీలో ప్రజాస్వామ్య పద్ధతిలో పాలన సాగాల్సిన చోట వార్డు సభ్యులకే సమాచారం ఇవ్వకపోవడంపై ఉన్నతాధికారులు స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు.

# బోనమెత్తిన కారేపల్లి మహిళలు





- **-ముత్యాలమ్మ నామస్మరణతో మార్మోగిన వీధులు**

టీ మీడియా,సెప్టెంబర్02,సింగరేణి(కారేపల్లి):ఖమ్మం జిల్లా కారేపల్లి గ్రామం బుధవారం బోనాల సంబరాలతో హోరెత్తింది.గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ (టోనీ) నేతృత్వంలో ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగను గతంలో ఎన్నడూ లేనివిధంగా వైభవంగా నిర్వహించారు.గ్రామంలోని మహిళలు పెద్ద సంఖ్యలో బోనాలు ఎత్తుకొని అమ్మవారికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.తెల్లవారుజాము నుంచే గ్రామంలో ఆధ్యాత్మిక,పండుగ వాతావరణం నెలకొంది.మహిళలు సంప్రదాయ దుస్తుల్లో అందంగా అలంకరించిన బోనాలను తలపై పెట్టుకొని వాడవాడలా ఊరేగింపుగా తరలివచ్చారు.డీజే పాటలు,డప్పుల మోతల మధ్య మహిళలు,యువత ఉత్సాహంగా నృత్యాలు చేయడంతో కారేపల్లి వీధులు సందడిగా మారాయి. చిన్నారుల నుంచి పెద్దల వరకు వేడుకల్లో పాల్గొనడంతో గ్రామమంతా జనసందోహంగా మారింది.బోనాల వేడుకలకు వైరా ఎమ్మెల్యే మాలోత్ రామదాసు నాయక్ హాజరై ముత్యాలమ్మ తల్లిని దర్శించుకున్నారు.అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.గ్రామ ప్రజలు సుఖసంతోషాలు,ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు.గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో బోనాల పండుగను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ టోనీ ప్రత్యేక చొరవ తీసుకున్నారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లను పర్యవేక్షించారు.గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలను భాగస్వాములను చేస్తూ బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఊరంతా ఒక్కటై.

ముత్యాలమ్మ తల్లి బోనాల సందర్భంగా కారేపల్లిలో ఎటుచూసినా పండుగ సందడే కనిపించింది.వాడవాడ నుంచి బోనాలతో తరలివచ్చిన మహిళలు అమ్మవారికి నైవేద్యం సమర్పించారు.గ్రామ ప్రజల ఐక్యత,మహిళల భక్తిశ్రద్ధలు,యువత ఉత్సాహం కలగలిసి ఈసారి బోనాల పండుగను ప్రత్యేకంగా నిలిపాయి.

# ఆ బండి ఎవరిది...?



- **'ఆయుధాల చోరీ'పై రంగంలోకి మిలటరీ ఇంటెలిజెన్స్**

టీ మీడియా, సెప్టెంబర్ 2 ,హైదరాబాద్ బ్యూరో : బొల్లారంలోని మద్రాస్? రెజిమెంట్?లో ఆయుధాల చోరీ వ్యవహారం దేశ రక్షణ శాఖలో పెను దుమారం రేపుతోంది. ఒకటి, రెండు కాదు ఏకంగా 12 అత్యాధునిక వెపన్స్?, వందల రౌండ్ల తూటాలు, మందుగుండు సామగ్రి చోరీ కావడం కలకలం సృష్టిస్తోంది. కశ్మీర్తో పాటు ఈశాన్య రాష్ట్రాల్లోని కల్లోలిత ప్రాంతాల్లో సైనిక క్యాంపులపై దాడి చేసి ఆయుధాలను దుండగులు దోచుకెళ్లడం మామూలే అయినా, ప్రశాంత వాతావరణం ఉండే సికింద్రాబాద్ కంటోన్మెంట్ ప్రాంతంలోని బొల్లారం మద్రాస్ రెజిమెంట్ నుంచి పెద్ద ఎత్తున ఆయుధాలు, మందుగుండు ఎత్తుకెళ్లడం ఆర్మీలోని ఉన్నతాధికారులనూ ఆశ్చర్యానికి, ఆందోళనకు గురి చేస్తోంది. నిబంధనల ప్రకారం స్థానిక బొల్లారం పోలీసులే దర్యాప్తు చేస్తున్నా, సమాంతరంగా మిలటరీ ఇంటెలిజెన్స్ కూడా రంగంలోకి దిగింది. ఢిల్లీ నుంచి పలువురు సైనిక అధికారులు హైదరాబాద్ నగరానికి వచ్చి చోరీకి గల అవకాశాలు, కారణాలు, తదనంతర పరిణామాలు, వివరాలపై ఆరా తీస్తున్నారు.

గోడ మీద నుంచి విసిరేశారా?

ఆర్మీ అధికారులు పోలీసులకు ఇచ్చిన వివరాల ప్రకారం 12 తుపాకులు, 21 మ్యాగజైన్లు, ఒక నైట్ విజన్ బైనాక్యులర్తో పాటు 1,912 బుల్లెట్లు చోరీ అయ్యాయి. ఆగస్టు 30న రాత్రి ఈ ఘటన చోటు చేసుకుంది. ఒకేసారి పెద్ద మొత్తంలో ఆయుధాలు ఎత్తుకెళ్లడం, పైగా ఆయుధాల నిల్వ ఉండే 'కోటె' తాళాలు, అందులో తూటాలు నిల్వ ఉంచే పెట్టెలకు ఉన్న తాళాలను పగులగొట్టి మరీ చోరీ చేయడమనేది కేవలం ఒక్కరితో, ఒక్కరోజు ప్రణాళికతో జరిగేది కాదనే విషయాన్ని అటు రక్షణ శాఖ, ఇటు తెలంగాణ పోలీసు అధికారులు అంగీకరిస్తున్నారు.విశ్వసనీయ సమాచారం ప్రకారం వెనక ప్రాంతంలో కొన్నిచోట్ల ప్రహరీ బలహీనంగా ఉందని, దానికి ఆనుకుని అవతలి వైపు కొన్ని నివాసాలు ఉన్నాయని, చోరీ చేసిన తర్వాత ముందస్తు వ్యూహం ప్రకారం ఆయుధాలు గోడమీదుగా విసిరేసి ఆ తర్వాత మాయం చేసి ఉంటారనే అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మద్రాస్ రెజిమెంట్కు హనుమాన్ టెంపుల్, బొల్లారం, అమ్ముగూడ, తూముకుంట వైపుల నుంచే రాకపోకలకు అవకాశం ఉంటుంది. ఈ అన్ని గేట్ల వద్ద జవాన్ల సెక్యూరిటీ ఉంటుంది. దర్యాప్తులో భాగంగా అధికారులు మంగళవారం ఈ గేట్లు, వాటి వద్ద ఉండే భద్రతా ఏర్పాట్లను నిశితంగా పరిశీలించారు. లోపలికి ప్రవేశించేటప్పుడు ఐడీ కార్డులు తనిఖీ చేస్తారు. వెళ్లేటప్పుడు మాత్రం ఎవరూ పట్టించుకోవడం లేదని తెలిసింది.

ఒక్కోటి 3.8 కిలోల బరువు

ఈ చోరీలో కచ్చితంగా నలుగురు, అంతకంటే ఎక్కువ మందే పాల్గొని ఉంటారని పోలీసులు, మిలటరీ నిఘా విభాగం అధికారులు అనుమానిస్తున్నారు. ఎందుకంటే చోరీ అయిన ఒక్కో ఏకే 203 రైఫిల్ 3.8 కిలోల బరువు, దాదాపు మీటరు వరకు పొడవు ఉంటుంది. ఇలాంటివి 4 ఆయుధాలు చోరీ అయ్యాయి. సుమారు మీటరు పొడవుతో, 4.3 కిలోలతో ఇన్సాస్ రైఫిల్ బరువు ఉంటుంది. ఇంత పొడవైన ఆయుధాలను ఎవరి కంటా పడకుండా దాచిపెట్టుకొని వెళ్లడం ఏమాత్రం సాధ్యం కాదు. ఇక చోరీ అయిన మందుగుండు సామగ్రి బరువు తక్కువలో తక్కువ 15 కిలోల వరకు ఉంటుంది. ఇదంతా తెలుసుకున్న అధికారులు రెండు రకాల నిర్ధారణకు వస్తున్నారు. ఒకటి చోరీ చేసిన ఆయుధాలు, మందుగుండును గోడ అవతలి వైపు విసిరేసి అటునుంచి అటే ఎత్తుకెళ్లడం, లేదంటే రెజిమెంట్లోనే ఎక్కడో ఒకచోట దాచి పెట్టి అదును చూసి బయటకు తరలించడం చేశారు. అందుకే మద్రాస్ రెజిమెంట్తో పాటు బొల్లారం కంటోన్మెంట్ పరిధిలోని ప్రతి అంగుళం వదిలిపెట్టకుండా చెకింగ్? చేస్తున్నారు. రెజిమెంట్కు ఆనుకొని మిల్కాసింగ్ గ్రౌండ్ ఉంది. ఈ రెండింటికీ కలిపి ఒకటే చుట్టూ గోడ ఉంది. ఒక ప్రైవేటు సీసీ కెమెరా పరిశీలించినప్పుడు చోరీ జరిగిన రోజు తెల్లవారుజామున 3.48 నిమిషాలకు మిల్కాసింగ్ గ్రౌండ్ వద్ద ఒక ద్విచక్ర వాహనం కనిపించింది. ఎంత వేగంగా వచ్చిందో అంతే వేగంగా వెళ్లింది. రాత్రిపూట కావడం, హెడ్లైట్ ఫోకస్ కారణంగా బైక్ నంబర్ సరిగా కనిపించలేదు. ఈ ఆయుధాల చోరీకి, ఈ వాహనానికి ఏమైనా సంబంధం ఉందా? అనే కోణంలోనూ అధికారులు ఆరా తీస్తున్నారు.

అదుపులో అనుమానితుడు!

మరోవైపు లెఫ్టినెంట్ కర్నల్ మయాంక్ గోవిటిర్కార్ ఫిర్యాదుతో బొల్లారం పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసును సీరియస్?గా తీసుకుని ప్రత్యేక బృందాలతో దర్యాప్తు చేస్తున్నారు. ఈ చోరీ సంఘ విద్రోహుల ప్రోద్బలంతో జరిగిందా? సిబ్బందిలో ఎవరైనా కావాలనే ఉద్దేశపూర్వకంగా చేశారా? అనే కోణంలో విచారణ చేస్తున్నారు. ప్రాథమిక అనుమానం ప్రకారం సిబ్బందిలో కొందరు ఈ పని చేసి ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. డాగ్ స్క్వాడ్తో తనిఖీలు నిర్వహించినప్పుడు ఒక డాగ్? స్క్వాడ్ మద్రాస్ రెజిమెంట్ సిబ్బందిలో ఒకరి దగ్గరికి వెళ్లి ఆగింది. దీంతో పోలీసులు, అధికారులు అనుమానితుడిని అదుపులోకి తీసుకుని కేసుకు సంబంధించి ప్రశ్నలు వేస్తున్నారు. మరోవైపు మద్రాస్ రెజిమెంట్లోని వివిధ ప్రాంతాల్లో తనిఖీలు చేస్తుండగా, ప్రహరీ సమీపంలోని గడ్డిలో పోలీసులకు ఒక మ్యాగజైన్ దొరికినట్లు సమాచారం. రెజిమెంట్లోని అధికారులపై కోపంతో సిబ్బంది ఈ పని చేసినట్లు ప్రచారం జరిగినా తుపాకులు, తూటాలు ఎత్తుకెళ్లడం అనేక అనుమానాలకు దారితీస్తోంది.

రెజిమెంట్లో హై అలర్ట్

చోరీ ఘటనను తీవ్రంగా పరిగణిస్తున్న ఆర్మీ అధికారులు అక్కడి రక్షణ శాఖ ప్రాంతంపై హై అలర్ట్ ప్రకటించారు. అంతర్గతంగా పూర్తి స్థాయి విచారణకు ఆదేశించారు. మద్రాస్ రెజిమెంట్లోని తుపాకులు, మందుగుండు సామగ్రి, రికార్డులు మొత్తాన్ని వెంటనే తనిఖీ చేయించారు. ఆయుధాల గదికి వెళ్లే అధికారం, యాక్సెస్ ఉన్న వారిని ప్రశ్నించి ఘటన జరిగిన ప్రాంతాన్ని పూర్తిగా సీజ్ చేశారు. తాజా పరిణామాల దృష్ట్యా కంటోన్మెంట్ ప్రాంతంలో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. ఆర్మీ స్థావరాలు, ట్రైనింగ్ సెంటర్ల మధ్య 16 మార్గాల గుండా సాధారణ ప్రజలు రాకపోకలు సాధించేందుకు అధికారులు అనుమతి ఇచ్చేవారు. మంగళవారం ఉదయం నుంచి వాటిని మూసేశారు. రక్షణ శాఖ సిబ్బందిని గేటు దగ్గర మొత్తం తనిఖీ చేశాకే లోపలికి అనుమతించారు. ఆయుధ చోరీకి సంబంధించి ఉన్నతాధికారులపై తీవ్రమైన చర్యలు తప్పేలా లేవని అర్థమవుతోంది. ముందు ఆయుధాల చోరీ ఘటనపై పూర్తి వివరాలు తెలిసిన తర్వాత అధికారులపై విచారణ మొదలయ్యే అవకాశం ఉంది. ఈ వ్యవహారంలో తీవ్రమైన నిర్లక్ష్యం ఉండటంతో కోర్టు మార్షల్ చేసే అవకాశం ఉందని ఆర్మీ గురించి తెలిసిన నిపుణులు చెబుతున్నారు.

## కల్యాణలక్ష్మీ,షాదీముబారక్ కొనసాగింపు

- **పొంగులేటి ప్రకటన**



టీ మీడియా, సెప్టెంబర్ 2 ,హైదరాబాద్ బ్యూరో : తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. సన్న వడ్లకు క్వింటాల్కు రూ.500 బోనస్ ఇస్తున్నట్లు తెలిపారు. వెయ్యిరోజుల పాలన సూపర్ హిట్ అని, ఆర్థిక పరిస్థితి బాలేకపోయినా సుపరిపాలన అందించామని తెలిపారు. గత పాలనలో రూ.8 లక్షల కోట్లకుపైగా అప్పులు చేశారని ఎద్దేశా చేశారు. గత ప్రభుత్వం అప్పులభారాన్ని మా నెత్తిన పెట్టినా.. సంక్షేమం,అభివృద్ధిని బ్యాలెన్స్ చేస్తూ వెళ్తున్నామని, వెయ్యి రోజుల్లో అభివృద్ధి, సంక్షేమం అందించామని తెలిపారు. భేషజాలకు పోకుండా.. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ను కొనసాగిస్తున్నామని, రూ.40 వేల కోట్ల పెండింగ్ బిల్లులు చెల్లిస్తున్నామని స్పష్టం చేశారు. సర్పంచ్ల బాకీలను కూడా తాము చెల్లించామని పొంగులేటి చెప్పారు. పంజాబ్ని మంచి వరి ఉత్పత్తి చేశామని, కాళేశ్వరం కూలిన తర్వాతనే తెలంగాణ ఈ రికార్డు సాధించిందని అన్నారు."ప్రతీ పంటలో రైతులకు భద్రత, భరోసా కల్పిస్తోంది. ఆ నాటి దొర వరేస్తే ఉరే అన్నారు. ఇవాళ సన్న వడ్లకు క్వింటాకు రూ.500 బోనస్ అందిస్తున్నాం. చావు నోటి దాకా వెళ్లొచ్చామన్నవారు అధికారం వచ్చాక నిరుద్యోగులను మోసం చేస్తూ పేపర్ లీక్స్ చేశారు. టీఎస్పీఎస్సీని ప్రక్షాళన చేస్తూ పారదర్శకంగా ఉద్యోగాలిచ్చాం. ఉద్యోగాలు ఇవ్వడం అనేది నిరంతరం జరిగే ప్రక్రియ. అప్పులతో అప్పచెప్పినా ప్రతీ హామీని చిత్తశుద్ధితో నెరవేరుస్తున్నాం. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటే అని ప్రజలకు కూడా తెలుసు. ఓపెన్గా బీజేపీతో జతకడితే అంతా సంతోషిస్తాం. ఒక్క కార్యక్రమాన్ని కూడా మెచ్చుకోరు. వారి సంస్కృతి అలాంటిది. కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచింది. అటువంటి రిజల్స్ చూసైనా వారు మారడం లేదు. గ్రామ పంచాయతీలను సైతం కాంగ్రెస్ గెలిచింది. పట్టణాల్లో మా పార్టీ బలంగా ఉందన్నారు. అక్కడ కూడా మేమే గెలిచాం" అని పొంగులేటి పేర్కొన్నారు.